సమగ్ర సమాచార పత్రిక
www.mudranews.in
# ముద్ర
హైదరాబాద్
బుధవారం, 10.06.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 219
పేజీలు: 06 వెల: రూ. 5

## కుండపోతతో హైదరాబాద్ అతలాకుతలం 02

**నగరంలో భారీ వర్షం**

- ప్రధాన రహదారులు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బందులు
- పలుచోట్ల విద్యుత్ అంతరాయం
- అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన



## ఓజీ గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు

**బ్యాంకాక్ – ఇండియా మార్గంలో యథేచ్ఛగా రవాణా**

- పోలీసుల అదుపులో హైదరాబాద్‌కు చెందిన జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళ
- శంషాబాద్ ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేసిన ఈగల్ ఫోర్స్

02




## జోజిలా టన్నెల్ తో మేఘా వరల్డ్ రికార్డ్

**శ్రీనగర్-లడక్ మధ్య కొత్త దారి** 02

- లడక్‌కు ఏడాది పొడవునా కనెక్టివిటీ
- గడ్కరీ సమక్షంలో కీలక ఘట్టం
- 15 నిమిషాల్లో శ్రీనగర్-లడక్ ప్రయాణం
- టన్నెల్ పనుల్లో భారీ పురోగతి



## భావితరాల శ్రేయస్సే లక్ష్యంగా..

స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామికవృద్ధికి ప్రాధాన్యం 02

- పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులు కాదు.. రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు
- 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు





## మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు..



- గాంధీ సారోవర్ ప్రాజెక్టుకే వ్యతిరేకం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు

02



## రేవంత్ ద్విముఖ వ్యూహం

### కేసీఆర్‌ను వదిలి.. కిషన్‌రెడ్డిపై రేవంత్ రెడ్డి గురి!

- 15 తర్వాత కిషన్ రెడ్డి సంగతి చూస్తామంటూ సీఎం సవాల్
- బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి నెట్టే రాజకీయ ఎత్తుగడ?
- యాంటీ-బీజేపీ ఓట్లపై కాంగ్రెస్ గురి
- కేంద్ర నిధుల అంశంతో బీజేపీపై దాడి
- తెలంగాణ సెంటిమెంట్‌ను తెరపైకి తెస్తున్న రేవంత్
- కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామేనని నిరూపించుకునే యత్నంలో బీజేపీ
- రేవంత్-కిషన్ మాటల యుద్ధం వేడెక్కిన తెలంగాణ

**ముద్ర డెస్క్ :** తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ దాడుల దిశను మార్చి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పక్కనపెట్టి కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డినే ప్రధాన లక్ష్యంగా చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రానికి కేంద్ర నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ బహిరంగ సభల వేదికగా కిషన్ రెడ్డిపై సీఎం విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే "ఈ నెల 15వ తేదీ తర్వాత కిషన్ రెడ్డి సంగతి చూస్తాం" అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. కాంగ్రెస్, బీజేపీల మధ్య పోరు మరింత ముదురబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, తెలంగాణలో బీఆర్ఎస్‌ను పూర్తిగా మూడో స్థానానికి పరిమితం చేసి రాష్ట్ర రాజకీయాలను కాంగ్రెస్–బీజేపీ మధ్య ద్విముఖ పోరుగా మార్చడమే రేవంత్ వ్యూహంగా కనిపిస్తోంది. గత ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ బలహీనపడిన నేపథ్యంలో ఆ పార్టీని టార్గెట్ చేయడం కంటే, బీజేపీని ప్రధాన ప్రత్యర్థిగా నిలబెట్టడం ద్వారా యాంటీ–బీజేపీ ఓటును కాంగ్రెస్ వైపు మళ్లించాలనే లెక్కలో సీఎం ఉన్నట్లు భావిస్తున్నారు. మిగతా 02లో

## మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా చారిత్రాత్మక అడుగు

**సీఎం రేవంత్ రెడ్డి**

- 'మహిళా శక్తి'లో భాగంగా మహిళా సంఘాలకు 553 టీజీఎస్ఆర్టీసీ బస్సుల అందచేత
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** మహిళలు సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా ఆస్తుల యజమానులు, వ్యాపారవేత్తలు, సంపద సృష్టికర్తలు, ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమాఖ్యలు కొనుగోలు చేసిన 553 టీజీఎస్ఆర్టీసీ బస్సులను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం సీఎం ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరైన మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన రేవంత్ రెడ్డి, మహిళలు సమాజంలో సగం, ఆకాశంలో సగం అని పేర్కొంటూ అభివృద్ధి ఫలితాలలో కూడా వారికి సమాన భాగస్వామ్యం ఉండాలన్నారు. మహిళలను రుణగ్రహీతల మిగతా 02లో

## మహిళలపై ఉన్న గౌరవాన్ని నిరూపించుకోవాలి

**మాజీ మంత్రి హరీశ్ రావు**



- జీతాలు ఇవ్వకుండా వేధింపులు..
- అంగన్‌వాడీలకు వేతనాలు ఇవ్వాలి
- కాంగ్రెస్ సర్కార్‌కు అంగన్ వాడీల ఉసురు తగులుతుంది

02

## నెలకు రూ.2 లక్షల జీతం.. రూ.200 కోట్ల ఆస్తులు!

**మోహన్ నాయక్ ఇంట్లో ఏసీబీ రైడ్స్**



- భారీగా నగదు, బంగారం స్వాధీనం
- 11 చోట్ల ఏకకాల సోదాలు
- అక్రమాస్తుల కేసులో సంచలనం

02

## సీఎం రేవంత్ ది డైవర్షన్ పాలిటిక్స్!

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

- అభద్రత, అహంకారం, నిరాశ, నిస్పృహలో సీఎం రేవంత్
- రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ దయాదాక్షిణ్యంతో బీజేపీ కేంద్రంలో అధికారంలో లేదు

02



## టీఆర్ఎస్ పోరుబాట

ఫీజుల నియంత్రణ చట్టం కోసం ఉద్యమం



- చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ముట్టడి

02

వందలాది మంది తెలంగాణ రక్షణ సేన కార్యకర్తల అరెస్ట్

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

**రాజ్యసభ ఎన్నికల్లో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ**

- మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు చేసిన ఈసీ
- బీజేపీ ఫిర్యాదుతో రాజ్యసభ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కీలక మలుపు




**ముద్ర తెలంగాణ బ్యూరో:** రాజ్యసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.. మధ్యప్రదేశ్‌లో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. మిగతా 02లో

## రాష్ట్ర అభివృద్ధికి భారీ ప్రణాళిక 02

### స్వర్ణాంధ్ర లక్ష్యాలపై ఫోకస్


**ఏపీ సీఎం చంద్రబాబు**



- కేపీఐలతో వృద్ధి రేటు పెరుగుతుంది
- 2026-27 లక్ష్యాలకు శాఖలకు సూచికల నిర్దేశం
- ప్రతి నెల ఆర్థిక నివేదికలకు నిర్ణయం
- ఆర్థిక పర్యవేక్షణకు ఏఐ టాస్క్ ఫోర్స్ ప్రతిపాదన
- డేటా ఆధారిత పాలనపై ప్రత్యేక దృష్టి

**ఇదీ AI ముద్ర**

మొన్నటిదాకా మాడు పగిలేలా ఎండలు.. ఈరోజు భారీ వర్షాలతో హైదరాబాద్ లో మునిగిన రోడ్లు.. వాతావరణం ఒక్కసారిగా ఎంత మారింది..






సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 10.06.2026
www.mudranews.in | @mudranews



## ఫైబర్ కోసం తృణధాన్యాలు ఎంచుకోండి




తెల్లటి అన్నం, మైదాకు బదులుగా బ్రౌన్ రైస్, ఓట్స్, రాగులు వంటి తృణధాన్యాలను రోజూ తీసుకోండి. వీటిలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

# రేవంత్ 'ద్విముఖ' వ్యూహం

**(మొదటి పేజీ తరువాయి)**
మరోవైపు తెలంగాణ సెంటిమెంట్‌ను కూడా రేవంత్ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. మూసీ ప్రక్షాళన, కేంద్ర నిధులు, రాష్ట్ర అభివృద్ధి వంటి అంశాలపై కిషన్ రెడ్డిని నిలదీస్తూ బీజేపీని రక్షణాత్మక స్థితిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో నిధులు తీసుకురాలేదన్న వాదనను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.
అయితే బీజేపీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నేరుగా ఢీకొట్టేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల హామీల అమలు, సీఎం ఢిల్లీ పర్యటనలపై కిషన్ రెడ్డి వరుస విమర్శలు చేస్తున్నారు. తామే కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయమని ప్రజల్లో బలంగా చాటుకునేందుకు కమలం పార్టీ ప్రయత్నిస్తోంది.
దీంతో తెలంగాణ రాజకీయాలు క్రమంగా కాంగ్రెస్–బీజేపీ కేంద్రంగా మారుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే 24 నెలలు అభివృద్ధి, రాజకీయ వ్యూహాలు, పరస్పర విమర్శలతో రాష్ట్ర రాజకీయాలను మరింత వేడెక్కించనున్నాయి. ముఖ్యంగా జూన్ 15 తర్వాత రేవంత్ ప్రకటించబోయే రాజకీయ కార్యాచరణ, దానికి బీజేపీ ఇచ్చే ప్రతిస్పందనపై తెలంగాణ రాజకీయాల భవిష్యత్ దిశ ఆధారపడనుంది.

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్

**(మొదటి పేజీ తరువాయి)**
మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్ పత్రాల పరిశీలన సందర్భంగా కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమెపై తెలంగాణలో నమోదైన క్రిమినల్ కేసులకు సంబంధించిన వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. బీజేపీ ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల అధికారులు, నామినేషన్ పత్రాల్లో పూర్తి సమాచారం అందించలేదని భావించి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించినట్లు సమాచారం. ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసులు సహా అన్ని వివరాలను అఫిడవిట్‌లో తప్పనిసరిగా వెల్లడించాల్సి ఉంటుంది. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణతో మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై అధికారికంగా స్పందించాల్సి ఉంది. అలాగే నామినేషన్ తిరస్కరణపై న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించే అవకాశాలపై కూడా చర్చ జరుగుతోంది. రాజ్యసభ ఎన్నికల ముందు చోటుచేసుకున్న ఈ పరిణామం కాంగ్రెస్‌కు పెద్ద రాజకీయ ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో రాజకీయ చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక

**ముద్ర, అమరావతి:**
రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్.డీపీ) లక్ష్యాలు, కీ–పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల (కేపీఐ ) అమలుపై ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, ఉద్యాన, రవాణా, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
2026–27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో వివిధ శాఖలకు కీ–పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశించిన సీఎం, జాతీయ సగటు కంటే వెనుకబడిన సూచికలను మెరుగుపరచి అగ్రశ్రేణి రాష్ట్రాల స్థాయికి తీసుకెళ్లాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలతో పాటు వాస్తవ వృద్ధి (రియల్ గ్రోత్) ఆధారంగా పనితీరును అంచనా వేసే స్కోరింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను క్షేత్రస్థాయిలో విశ్లేషించేందుకు ప్రతి నెల 12వ తేదీన ఆర్థిక నివేదికలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాలపై చేసే వ్యయం కనీసం 3.5 రెట్లు ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించేలా ఉండాలని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవహారాల రియల్‌టైమ్ పర్యవేక్షణ కోసం ఏఐ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై కూడా చర్చించారు.
2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని, తయారీ, గనులు, వాణిజ్యం, రవాణా రంగాలతో పాటు అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్‌పోర్టుల ద్వారా ఆర్థిక వ్యవస్థలో మల్టిప్లయర్ ఎఫెక్ట్ సాధించేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. కేపీఐలు మెరుగ్గా ఉంటే రాష్ట్ర వృద్ధి రేటు కూడా గణనీయంగా పెరుగుతుందని ఆయన అన్నారు.

# మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు..

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:**
మూసి ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని గాంధీ సారోవర్ ప్రాజెక్టుకే వ్యతిరేకమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రశిక్షణ మహా అభియాన్ 2026 రెండు రోజుల శిక్షణ ఆయన శిబిరాన్ని పార్టీ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు పట్టించుకోకుండా తప్పుడు సమాచారం ఇస్తున్నారని విమర్శించారు. దేశంలో కొనుగోలు చేసిన ధాన్యంలో 50% తెలంగాణ నుంచే కొనుగోలు చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం దిగుబడి అంచనాల్లో విఫలమైందని ఆరోపించారు. కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేదని విమర్శించారు. బీజేపీ నేతలపై రేవంత్ రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకే కాళేశ్వరం అంశంలో కాలయాపన చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో రైల్వే ఏర్పాట్ల కోసం ఎల్ అండ్ టి తో కలిసి మాట్లాడి కేంద్రం నుండి రాష్ట్రానికి 1600 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఇచ్చామన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు కేటాయించి అన్ని పర్మిషన్లు ఉన్నా అపార్ట్మెంట్లను కూలగొడుతూ పేదలను అన్యాయంగా భూములు ఇండ్లు కుల్లగొడుతూ ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, నిజాంబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కళ్యాణ్ నాయక్, శ్రీనివాస రెడ్డి, తూటిపల్లి రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ శ్రీ వర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ, మురళీధర్ రెడ్డి, చంద్రశేఖర్ గారు జిల్లా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నరోత్తం రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, చంద మహేందర్ గుప్తా, కాదూరి అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, వైజయంతి, వేముల నరేష్, జిల్లా కోశాధికారి సోమ నరసయ్య, జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు, ఐటీ సెల్ ఇంచార్జ్ వెంకటేష్ గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం పాల్గొన్నారు.

# గంజాయి ముఠా గుట్టురట్టు

ముద్ర, తెలంగాణ బ్యూరో :
హైదరాబాద్‌లో అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ ముఠాను ఈగల్ ఫోర్స్ తెలంగాణ, కస్టమ్స్, ఎన్‌సీబీ అధికారులు సంయుక్తంగా ఛేదించారు. శంషాబాద్ విమానాశ్రయంలో హైదరాబాద్‌కు చెందిన జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుంచి 2.15 కిలోల ఓజి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో కేరళకు చెందిన నఫీద్ అలియాస్ అలెక్స్ ఈ ముఠాకు ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు తేలింది. మహిళా జూనియర్ ఆర్టిస్టులను ఒక్కో ట్రిప్‌కు రూ.20 వేల పారితోషికం ఇస్తామని ఆశచూపించి డ్రగ్స్ రవాణాకు వినియోగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ముఠాలో రాజు బిస్వాస్‌తో పాటు గంగా భవాని, గౌరి అనే మహిళలు కూడా భాగస్వాములుగా ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరిన్ని వివరాలపై విచారిస్తున్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగు

**(మొదటి పేజీ తరువాయి)**
స్థాయి నుంచి ఆస్తుల యజమానుల స్థాయికి తీసుకువెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని సీఎం తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 553 మండల మహిళా సమాఖ్యలు రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 బస్సులను కొనుగోలు చేసి టీజీఎస్‌ఆర్టీసీకి లీజుకు ఇచ్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ. 69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం నెలకు సుమారు రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు వస్తోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్లకు పైగా అద్దె ఆదాయం అందినట్లు వెల్లడించారు.



ఈ బస్సులు మహిళల ఆర్థిక స్వావలంబన, యాజమాన్య హక్కులకు ప్రతీకలని పేర్కొన్న సీఎం, సంక్షేమం నుంచి సంపద సృష్టి వైపు మహిళలను నడిపించే ఆర్థిక విప్లవానికి ఇవి చిహ్నాలుగా నిలుస్తాయని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 308 కోట్లకు పైగా మహిళా ప్రయాణాలు నమోదై, సుమారు రూ.10,696 కోట్ల ప్రయాణ వ్యయం ఆదా అయిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని స్పష్టం చేసిన సీఎం, మహిళా సంఘాలను రవాణా, వ్యవసాయం, మార్కెటింగ్, ఆహార ప్రాసెసింగ్, సేవా, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేసే చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మహిళలకు శాశ్వత మౌలిక వసతుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని, మహిళా ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను కల్పించేందుకు 106 వాణిజ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. మహిళల పేరునే గృహాలు, ఇతర ఆస్తుల నమోదు జరగడం ద్వారా ఆర్థిక భద్రత, సామాజిక గౌరవానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలకు రూ.61 వేల కోట్లకు పైగా రుణాలు అందించామని, దాదాపు రూ.2 వేల కోట్ల వడ్డీ రాయితీని ప్రభుత్వం భరించిందన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా మార్చిన చారిత్రాత్మక అడుగుగా అభివర్ణించగా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.
రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు నవీన్ యాదవ్, శ్రీ గణేష్, మల్‌రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి , తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కలువ సుజాత గుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు దాన కిషోర్, వికాస్ రాజ్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హరీష్ ముకుంద్ రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, మహిళా సమాఖ్యల ప్రతినిధులు, అధికారులు , రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ది డైవర్షన్ పాలిటిక్స్..!

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలకు కిషన్ రెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనపై, కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తోందని ఆయన విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన కిషన్ రెడ్డి, తాను తెలంగాణ ప్రజలకు, సికింద్రాబాద్ ప్రజలకు, బీజేపీకి మాత్రమే జవాబుదారినని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన ఏ అంశంలోనైనా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తాను ఏ ప్రాజెక్టును అడ్డుకున్నానో నిరూపిస్తే రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమని సవాల్ విసిరారు.
ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని సీఎంకు కిషన్ రెడ్డి సవాల్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చాయని ఆరోపించారు. మెట్రో ఫేజ్–2 ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ఉద్దేశం తనకు లేదని ఆయన పేర్కొన్నారు.

## టీఆర్ఎస్ పోరుబాట

**ముద్ర, హైదరాబాద్ :**
కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల పెంపును నిరసిస్తూ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) మంగళవారం హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో ఉన్న స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌ను ముట్టడించింది. ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్యకర్తలు గంటకు పైగా ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రాష్ట్రంలోని పలు కార్పొరేట్ పాఠశాలలు 100 నుంచి 150 శాతం వరకు ఫీజులు పెంచి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని టీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ సమస్యపై స్పందించడం లేదని విమర్శించారు. అలాగే ఫీ రీయింబర్స్‌మెంట్ పథకానికి సంబంధించిన జీవో నంబర్–7ను రద్దు చేసి, పెండింగ్‌లో ఉన్న రూ.11 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా, కొందరు నాయకులు కార్యాలయ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నించారు.

## మహిళలపై గౌరవాన్ని నిరూపించుకోవాలి

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
అంగన్‌వాడీ ఉద్యోగులకు రెండు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని చెప్పే ప్రభుత్వం ముందుగా అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు.
మంగళవారం ఎక్స్ వేదికగా స్పందించిన హరీశ్‌రావు, రాష్ట్రంలోని 62 వేల మంది అంగన్‌వాడీ సిబ్బంది వేతనాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు.

## జోజిలా టన్నెల్‌తో 'మేఘా' వరల్డ్ రికార్డ్

**ముద్ర, ఢిల్లీ :**
దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఒకటైన జోజిలా టన్నెల్ నిర్మాణంలో కీలక ఘట్టం విజయవంతంగా పూర్తైంది. టన్నెల్ రెండు వైపులను కలిపే బ్రేక్‌త్రూ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొని చివరి పేలుడుకు ట్రిగ్గర్ నొక్కారు. ఈ కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా, మనోజ్ సిన్హాతో పాటు మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు. అధికారుల ప్రకారం.. అనుకున్న సమయానికి ఆరు నెలల ముందే బ్రేక్‌త్రూ పూర్తి చేయడం విశేషం. ప్రస్తుతం టన్నెల్ నిర్మాణ పనులు 85 శాతం పూర్తయ్యాయి. 2028 ఫిబ్రవరిలో ఈ టన్నెల్ ప్రజలకు అందుబాటులోకి రానుంది. జమ్మూ–కాశ్మీర్, లడక్ ప్రాంతాల మధ్య ఏడాది పొడవునా నిరంతర రాకపోకలకు దోహదపడనుండగా.. ప్రస్తుతం 1 నుంచి 1.5 గంటలు పట్టే ప్రయాణ సమయం కేవలం 15 నిమిషాలకు తగ్గనుంది. ప్రాంతీయ అభివృద్ధికి.. వ్యూహాత్మక రవాణా సౌకర్యాల బలోపేతానికి కీలకం కానుంది.

## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు

**ముద్ర, తెలంగాణ బ్యూరో**
మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన ఎఫ్‌టీసీసీఐ ఎక్సలెన్స్ అవార్డ్స్–2026 కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఐటీ, లైఫ్ సైన్సెస్, మ్యానుఫ్యాక్చరింగ్, డీప్‌టెక్ రంగాల్లో తెలంగాణను దేశంలోనే ప్రముఖ వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.




పారిశ్రామికాభివృద్ధి కేవలం పెట్టుబడులు, భూములపై ఆధారపడకుండా నాలెడ్జ్ ఎకానమీ, మేధో సంపత్తి ఆధారంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాలను పెంపొందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహంగా ప్రత్యేక పాలసీ అమలు చేస్తున్నామని, పెండింగ్ సబ్సిడీలను దశలవారీగా విడుదల చేస్తున్నామని చెప్పారు.
పారిశ్రామికవేత్తలను కేవలం పెట్టుబడిదారులుగా కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా చూస్తున్నామని, వారి సూచనలను స్వాగతిస్తామని మంత్రి స్పష్టం చేశారు. స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామిక వృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు రవి కుమార్, కేకే మహేశ్వరి, శ్రీనివాస్ గరిమెల్లా, భాస్కర్ రెడ్డి, అనిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## నెలకు రూ.2 లక్షల జీతం.. రూ.200 కోట్ల ఆస్తులు!

**ముద్ర హైదరాబాద్ :**
మోహన్ నాయక్ అక్రమాస్తుల కేసులో ఏసీబీ సోదాలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఆర్అండ్‌బీ శాఖ ఇంజినీర్–ఇన్–చీఫ్ మోహన్ నాయక్ నివాసాలు, బంధువుల ఇళ్లలో నిర్వహించిన దాడుల్లో భారీగా నగదు, బంగారం, విలువైన ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆయనకు చెందిన ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైగా ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ప్రాంతాల్లో జరిగిన ఈ సోదాల్లో రూ.65 లక్షల నగదు, 1.5 కిలోల బంగారం, లగ్జరీ కార్లు, బినామీ ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభించాయి. కాంట్రాక్టుల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడి ఈ ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉండగా, ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది.



## కుండపోతతో హైదరాబాద్ అతలాకుతలం

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
నైరుతి రుతుపవనాల ప్రభావంతో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కేవలం గంట వ్యవధిలోనే పలుచోట్ల 40 నుంచి 50 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది.
భారీ వర్షం కారణంగా మాధాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్, బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించింది. రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడగా, విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది.
ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు హైదరాబాద్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది రంగంలోకి దిగారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో ప్రయాణాలు చేయకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. వర్షాకాలంలో వాహనాలను నెమ్మదిగా నడపడంతో పాటు వాతావరణ హెచ్చరికలను గమనించాలని ట్రాఫిక్ పోలీసులు నగరవాసులకు సూచించారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 10.06.2026
www.mudranews.in | @mudranews



### ఫైబర్ కోసం పండ్లను రసాలుగా కాకుండా నేరుగా తినండి

పండ్లను జ్యూస్ రూపంలో తాగితే వాటిలో ఉండే పీచు పదార్థం కోల్పోతాము. కాబట్టి ఆపిల్, జామ వంటి పండ్లను తొక్కతో సహా నేరుగా నమిలి తినడం ఎంతో మంచిది.



# ఫిట్ ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్–2 విజయవంతం



**ముద్ర, హైదరాబాద్:**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ సహకారంతో ఫిట్‌ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్–ఎడిషన్ 2ను జూన్ 7న గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 250 మంది ఈతగాళ్లు పాల్గొని క్రీడాస్ఫూర్తి, ఫిట్‌నెస్, సమానత్వం, పోటీతత్వాన్ని చాటిచెప్పారు.

ఈ ఏడాది ఛాంపియన్‌షిప్‌లో ప్రత్యేక ఆకర్షణగా హైదరాబాద్‌లో తొలిసారిగా మేధో వికలాంగత, ఆటిజం ఉన్న చిన్నారుల కోసం ప్రత్యేక స్విమ్మింగ్ పోటీలను నిర్వహించారు. ఈ విభాగంలో సుమారు 50 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించడం అందరినీ ఆకట్టుకుంది.

స్విమ్మింగ్ క్రీడాభివృద్ధి, ఫిట్‌నెస్ ప్రోత్సాహం, ప్రతి చిన్నారికి సమాన క్రీడా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఫిట్ ఫార్ములా వ్యవస్థాపకుడు వినోద్ పాస్వాన్ ఆధ్వర్యంలో, సహ వ్యవస్థాపకురాలు మేఘా తార్సే నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె. శివసేన రెడ్డి అందించిన సహకారం, ప్రోత్సాహానికి ఫిట్‌ఫార్ములా సంస్థ కృతజ్ఞతలు తెలిపింది. అలాగే ముఖ్య అతిథిగా హాజరై యువ క్రీడాకారులను ప్రోత్సహించిన వాకిటి శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. గచ్చి బౌలి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, స్విమ్మింగ్ కోచ్ ఆయుష్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, సాంకేతిక అధికారులు, రిఫరీలు, వాలంటీర్లు, కోచ్‌లు, లైఫ్‌గార్డులు, ఫిట్‌ఫార్ములా సిబ్బంది అందరి కృషిని నిర్వాహకులు అభినందించారు.

## ప్రతిభా పురస్కార విజేతలు

పోటీల్లో వివిధ వయో విభాగాల్లో హయంత్, పౌష్ణ, ఆర్ణ, మానస్విని, రుద్వి, ప్రదిత్, పాలిని, అద్విక, సాత్విక, జైజీత్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. అండర్–8 నుంచి ఓపెన్ కేటగిరీ వరకు జరిగిన పోటీల్లో విజేతలు ప్రతిభతో ఆకట్టుకున్నారు.

## స్పాన్సర్ల సహకారం అభినందనీయం

ఈ ఛాంపియన్‌షిప్ విజయవంతం కావడంలో హేమాంగి హాస్పిటల్ టైటిల్ స్పాన్సర్‌గా, న్యూ హోప్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ అసోసియేట్ స్పాన్సర్‌గా కీలక పాత్ర పోషించాయి. వారి సహకారంతో పాల్గొన్న క్రీడాకారులు, తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం చిరస్మరణీయ అనుభవంగా నిలిచింది. పోటీల ముగింపు సందర్భంగా ఘనంగా పతకాల ప్రదానోత్సవం నిర్వహించి విజేతలను సత్కరించారు. కార్యక్రమ విజయానికి సహకరించిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, కోచ్‌లు, అధికారులు, వాలంటీర్లు, మద్దతుదారులందరికీ ఫిట్‌ఫార్ములా సంస్థ అభినందనలు తెలియజేసింది.

ఈ కార్యక్రమంలో ఫిట్‌ఫార్ములా వ్యవస్థాపకుడు వినోద్ పాస్వాన్, సహ వ్యవస్థాపకురాలు మేఘా తార్సే, డైరెక్టర్ సంజయ్ సోనార్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య



**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి:**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో మంగళవారం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న కార్తీక్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరి వేసుకున్నాడు. యూనివర్సిటీ లో ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వడానికి వచ్చి హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. కార్తిక్ ఆత్మహత్య విషయం తోటి విద్యార్థులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనతో విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. మృతి చెందిన కార్తీక్ పాలమూరు యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. తన కోర్సుకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును కాలేజీలో సబ్మిట్ చేయటానికి అతడు యూనివర్సిటీకి వచ్చాడు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ, అంతలోనే హాస్టల్ గదిలోకి వెళ్లి ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ధాన్యాన్ని త్వరగా అన్ లోడ్ చేయాలి



### - కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ముద్ర, వనపర్తి:**

గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం మండలం పరిధిలోని లక్ష్మి వారహి ఇండస్ట్రీ, పెబ్బేరు పరిధిలో రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లుల గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. లారీలలో ఉన్న ధాన్యంపై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు. మిల్లుల వద్ద లారీలను ఎక్కువ సమయం వేచి ఉంచకుండా తగ్గించేందుకు గాను హమాలీల సంఖ్యను పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీల ను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజు వారీ అన్లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండ కుండా చూడాలని అధికారులను, మిల్లర్ల ను ఆదేశించారు. ఇంకా ధాన్యం నిల్వ చేయడానికి గోదాములను సిద్ధం చేయా లని పౌర సరఫరాల అధికారికి సూచిం చారు.

జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# మార్కెట్ విలువ పెంపుతో వెలవెలబోయిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**ముద్ర, తాండూర్ ప్రతినిధి:**

వికారాబాద్ జిల్లా తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏ క్షణాన ఏమి జరుగుతుందో, ఎప్పుడు నెట్వర్క్ ఉంటుందో, ఎప్పుడు ఏ సబ్ రిజిస్టర్ వస్తాడో ఎవరికి అర్థం కాని పరిస్థితి తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం లో నెలకొంది. వికారాబాద్ జిల్లాలోని అత్యధిక ఆదాయం తాండూర్ రిజిస్టర్ కార్యాలయం నుండి ప్రభుత్వానికి వెళ్తుంది. కానీ ఇక్కడి వసతుల గురించి పట్టించుకునే నాథుడే లేడు. ఇటీవల ప్రభుత్వం ఇష్టానుసారంగా మార్కెట్ విలువలు పెంచింది. భూముల ధరల కంటే కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగడం చూస్తుంటే మధ్య తరగతి ప్రజలు ప్లాట్లు కొనాలంటేనే రిజిస్ట్రేషన్ చార్జీలు చూసి భయపడిపోతున్నారు, అనునిత్యం రద్దీగా ఉండే సబ్ రిజిస్టర్, మరియు డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసులు ప్రభుత్వం ధరలు పెంచిన నాటి నుండి ప్రజలు లేక వెలవెలబోతున్నాయి. అనునిత్యం వార్తల్లో కనిపించే తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వేరే వ్యక్తుల పెత్తనం, పలుకుబడి కలిగిన నాయకుల అధికారం, అటువంటి వారికి అక్కున చేర్చుకొని అటువంటి వారి పనులు చేయడం తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి పెట్టింది పేరు, కానీ మధ్యతరగతి, సామాన్య ప్రజానీకానికి మాత్రం పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు వాపోతున్నారు. ఇదివరకు సబ్ రిజిస్టర్‌గా విధులు నిర్వర్తించిన వ్యక్తికి రిజిస్టర్ కార్యాలయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని స్థానికంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా తాండూరు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రెగ్యులర్ సబ్ రిజిస్టర్ ను నియమించి, పెంచిన మార్కెట్ విలువలు మరియు రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుదల పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డాక్యుమెంట్ రైటర్లు ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన తెలంగాణ కిక్ బాక్సర్లు

### - 19 పతకాలతో చరిత్ర సృష్టించిన రాష్ట్ర క్రీడాకారులు



**ముద్ర, హైదరాబాద్:**

ఒడిశాలో నిర్వహించిన వాకో ఇండియా జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్–2026లో తెలంగాణ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి 19 పతకాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మే 30 నుంచి జూన్ 3 వరకు కేటీ గ్లోబల్ స్కూల్ వేదికగా జరిగిన ఈ పోటీల్లో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ తరఫున 34 మంది అథ్లెట్లు 58 విభాగాల్లో పోటీపడి 6 స్వర్ణ, 3 రజత, 10 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో తెలంగాణ జాతీయ స్థాయిలో 8వ స్థానాన్ని దక్కించుకుంది. జూనియర్ నేషనల్స్ చరిత్రలో తెలంగాణకు ఇంత భారీ సంఖ్యలో పతకాలు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం.

ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిన క్రీడాకారులను ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాల దేవి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారుల పతకాలు, సర్టిఫికెట్లను పరిశీలించిన ఆమె వారి ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

స్వర్ణ పతకాలను జశ్వన్ సదాబత్తుల (2), ప్రభు దాస్ వానరాసి, వరుణ్ మల్లెల, జయవర్ధన్ పూసల, గురువీర్ సింగ్ బోనిల సాధించారు. రజత పతకాలను శ్రేష్ఠ రెడ్డి పాశం, పూజిత దప్పు సాధించగా, మహిత్ చౌదరి బలుసు ఒక రజతం, ఒక కాంస్య పతకం గెలుచుకున్నారు. కాంస్య పతకాలను లోకేష్ చోడిబోయిన, పర్శి కార్తీక్, మాటెగం అక్షయ, ప్రియ హరి, గణేష్ పూసల, రాజశేఖర్ ఎర్నాల, రిజ్వాన్ ఫరూఖీ మహమ్మద్, వికాస్ కృష్ణన్ ఎం, జైపాల్ నడిమిదొడ్డి సాధించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అనిత, తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సి. రామాంజనేయులు, జనరల్ సెక్రటరీ ఎం. మహిపాల్‌తో పాటు కోచ్‌లు ఎస్.కె. ముజాహిద్, డి. లక్ష్మణ్, జి. మల్లేష్, ఎం. ప్రవీణ్, జి. మణికంఠ, పి. కుమార్ పాల్గొన్నారు. క్రీడాకారుల విజయానికి కోచ్‌ల కృషి ఎంతో కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు

### - కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:**

జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటి ల్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో వారు పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు, యువతలో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన కలెక్టర్, మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్యాశాఖలతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతా ల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక నిఘా బృందాలతో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాజంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని వంకేశ్వరం గ్రామంలో 16 గంజాయి మొక్కలు, 19 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి గాయత్రి తెలిపారు. అక్రమ గంజాయి సాగు, నిల్వలపై ఎక్సైజ్ శాఖ చేపట్టిన చర్యలను ఎస్పీ అభినందించారు.

ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు, విద్యాశాఖ, వైద్యశాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.


### తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ కార్పొరేషన్ విద్యా కమిటీ

# చైర్మన్ గా మాచిపెద్ది శివకుమార్

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:**

తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ కార్పొరేషన్ విద్యా కమిటీ చైర్మన్‌గా మాచిపెద్ది శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్య వైశ్య ప్రముఖులు, మిత్రు లు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాచిపెద్ది శివకుమార్ మాట్లాడుతూ, విద్యా రంగంలో విశేష సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్య వైశ్య సమాజ అభివృద్ధికి విద్యను ప్రధాన ఆయుధంగా మలుస్తూ విద్యార్థుల ప్రగతి, నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యా అవకాశాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే సమాజంలో విద్యా చైతన్యాన్ని పెంపొందించడం, యువతను పోటీ ప్రపంచానికి సిద్ధం చేయడం, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం కోసం పలు వినూత్న కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు.



# ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీతో విద్యార్థినులకు ప్రోత్సాహం

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:**

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ప్రతి రోజూ కళాశాలకు హాజరవుతూ అధ్యాపకులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని అన్ని విషయాల్లో పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులు, కళాశాల, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు.

ఎస్ఎస్‌సీ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పొందుతూ నాణ్యమైన విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కిరణ్ బేడీ జన్మదిన వేడుకలు

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:**

క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ఐపీఎస్ అధికారి కిరణ్ బేడీ జన్మదిన వేడుకలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. అలాగే కదిరేపాడు, మంగనూరు పాఠశాలలకు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు కిరణ్ బేడీని ఆదర్శంగా తీసుకుని ధైర్యంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా కిరణ్ బేడీ మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు క్లాస్మేట్ క్లబ్ సభ్యుల మాదిరిగా సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

అనంతరం క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకుడు వాసా రాఘవేందర్ మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను చదివి వారి అడుగుజాడల్లో నడవాలని, యువతలో సాధారణ విజ్ఞానం పెంపొందేందుకు ప్రతి రోజు విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 10.06.2026
www.mudranews.in | @mudranews



## ఫైబర్ కోసం..



కూరగాయల మోతాదు పెంచండి:మీ భోజనంలో సగం భాగం ఆకుకూరలు, క్యారెట్, బ్రోకోలీ వంటి పీచు ఎక్కువగా ఉండే కూరగాయలు ఉండేలా చూసుకోండి. ఇవి శరీరానికి తక్కువ కేలరీలతో పాటు ఎక్కువ ఫైబర్‌ను అందిస్తాయి.

## విద్యా హక్కు చట్టం అమలు చేయండి

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నం శివాజీ గౌడ్**



ద్ర ప్రతినిధి, నిర్మల్:రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం విద్యా హక్కు చట్టం కఠినంగా అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నం శివాజీ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. విద్య ప్రతి చిన్నారి హక్కు అయినా వ్యాపార వస్తువుగా మారిపోయిందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ వేల రూపాయల ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాల్సి ఉన్నప్పటికీ విద్యాసంస్థలు ఆ నిబంధనను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడం వల్లే ప్రైవేట్ విద్యాసంస్థల దందా రోజురోజుకు పెరుగుతోందన్నారు. ఆకర్షణీయమైన పేర్లతో ప్రజలను ఆకర్షిస్తూ అనుమతులు, మౌలిక వసతులు లేకుండానే అనేక పాఠశాలలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పుస్తకాలు, యూనిఫామ్‌లు, బస్సు ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, లేనిపక్షంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ అధికారులతో సమీక్షలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్**



**ముద్ర, కోరుట్ల:** మెట్పల్లి మున్సిపాలిటీలో జరుగుచున్న అభివృద్ధి పనులు, పెండింగ్ లో ఉన్న పనుల గురించి అన్ని విభాగాల అధికారులతో మంగళవారం రోజు మున్సిపల్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలైన నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు, సానిటేషన్ విభాగానికి సంబంధించి రాబోవు వర్షాకాలంలో వర్షపు నీరు వెళ్ళుటకు అన్ని మురుగు కాలువలను శుభ్రం చేసి ఉంచాలని, అలాగే చెత్తను నాలుగు రకాలుగా వేరుచేసి విడివిడిగా సేకరించి డంపింగ్ యార్డ్ నందు విడివిడిగా వేరు చేయాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి భవన నిర్మాణ అనుమతులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అనుమతికి విరుద్ధంగా నిర్మించే నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని తెలిపినారు. చేయూత పెన్షన్లకు లైవ్ అథెంటికేషన్ చేయని వారి వివరాలను స్థానిక కౌన్సిలర్ల సహాయంతో వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా కొత్త సురేశ్



**ముద్ర, కోరుట్ల:** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన ఆర్య వైద్య సంఘ నాయకులు, ప్రముఖ వ్యాపార వేత్త కొత్త సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సోమవారం సురేష్ కు నియామక పత్రాన్ని అందించారు. సురేష్ రాష్ట్ర నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అందరినీ కలుపుకొని పోతూ రాష్ట్ర, జిల్లా ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పట్టణానికి చెందిన పలువురు వ్యాపార వేత్తలు, సంఘ నాయకులు సురేష్ కు అభినందనలు తెలిపారు.

## పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ముద్ర, మహాదేవపూర్:** ప్రతినెల 9న నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని రేగొండ పీహెచ్సీలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని 10 ఏళ్ల నుంచి నిర్వహించడం జరుగుతుందని, గర్భిణులకు నాణ్యమైన సమగ్ర గర్భధారణ వైద్య సేవలను అందించడం తల్లి, శిశు మరణాలను తగ్గించడం హైరిస్క్ గర్భధారణను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ మని తెలిపారు. గర్భిణీలకు సమగ్ర వైద్య పరీక్షలు, రక్తపోటు, బరువు, రక్తహీనత పరీక్షలు, రక్తం, మూత్ర పరీక్షలు మరియు ఇతర అవసరమైన పరీక్షలు గర్భస్థ శిశు పెరుగుదల అంచనా అవసరమైన వారికి అల్ట్రాసౌండ్ సేవలు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, ప్రత్యేక పర్యవేక్షణ, ఐరన్ ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రల పంపిణీ, ప్రసవానికి ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పోషకాహారం తల్లిపాల ప్రాముఖ్యత కుటుంబం మద్దతుపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 237మంది గర్భిణీ స్త్రీలను పరీక్షలు జరిపి 46 మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలను సేవలు అందించారు. గర్భిణీలు ఈ సేవలు వినియోగించుకొని ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హిమబిందు సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 60 ఏళ్ల కల నెరవేరిన వేళ..

**రూ.9 లక్షలతో 11 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులు ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**





**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** జగిత్యాల రూరల్ మండల మొరపల్లి గ్రామంలో గ్రామ ప్రజల 6 దశాబ్దాల చిరకాల కల మంగళవారంతో నెరవేరింది. రూ.9 లక్షల నిధులతో ఇండ్ల పై ఉన్న 11కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కు ముందడుగు పడింది. ఈ మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మంగళవారం షిఫ్టింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లపై 11కేవీ లైన్ ఉండడం చాలా ప్రమాదకరమని, లైన్ షిఫ్టింగ్ కి ప్రజల సహకారం కూడా అవసరమని, అప్పుడే పనులు చేయడం సాధ్యపడతాయని అన్నారు. ఈ కరెంట్ లైన్ వల్ల ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ మరణించారాని, ఇది చాలా బాధాకరమని, ప్రభుత్వ పరంగా పరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులకు 2 ఎకరాలు వరకు రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని, దాదాపు 90% రైతులు చిన్న సన్న కారు రైతులు 2 ఎకరాల లోపు వారేనని అన్నారు.ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ తో ఆహార భద్రతఇందిరమ్మ ఇళ్లు గొప్ప కార్యక్రమం, పేదల సొంతింటి కల సాకారం అవుతుందని పేర్కొన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు రాష్ట్రంలో కరువు కు కారణం ముఖ్యమంత్రి అనడం హాస్యాస్పదం గా ఉందన్నారు. గ్రామంలో శ్మశాన వాటిక కు పోల్స్, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్ కట్ట రాజేందర్, మాజీ ఎంపిటిసి భూమా రెడ్డి, మాజీ సర్పంచ్ గంగారం, జిల్లా సర్పంచుల ఫోరమ్ బొలిశెట్టి గంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, నాయకులు బాల ముకుందం, ఏడీఈ జవహర్ నాయక్, ఏఈ శ్రీధర్, ఏఎంసీ డైరెక్టర్ గంగారెడ్డి, నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో కార్పొరేట్ విద్య అందించాలి

**కలెక్టర్ భవేష్ మిశ్రా**



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతోపాటు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. వసతి గృహాల్లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించి నాసిరకం, గడువు ముగిసిన సరుకులు వాడకుండా చూడాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించడం కోసం మెస్ కమిటీలో విద్యార్థులను భాగస్వాములు చేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, ఎంఈఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## ఈవీఎం, వివి ప్యాట్లను పరిశీలన



**ముద్ర, మహాదేవపూర్:** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం, వివి ప్యాట్ గోదామును తనిఖీ చేశారు. గోదాం భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు, డబుల్ లాక్ సిస్టమ్ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, యంత్రాల నిర్వహణ రికార్డులు, స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్‌లను తనిఖీ చేసి, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు నిష్పాక్షికత కోసం ఈవిఎంల, వివి ఫ్యాట్ ల భద్రత ప్రాధాన్యత దృష్ట్యా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. గోదాంలో ఉన్న అన్ని యంత్రాలు సక్రమంగా భద్రపరచబడి ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకాలు చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తాళం వేసి సీల్ వేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి ఒక వరం

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**ముద్ర, కోరుట్ల:** పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి వరంలాంటిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలానికి చెందిన కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ రూ.89,10,324 విలువైన 89 చెక్కులను మల్లాపూర్ లోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల విషయంలో కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలిచారన్నారు. సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ అనేక వినూత్న పథకాలను అమలు చేశారన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో కేసీఆర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.

## వాతావరణంలో మార్పులు.. తస్మాత్ జాగ్రత్త

**భూపాల్‌పల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



**ముద్ర, మహాదేవపూర్:** రాబోయే 5 రోజుల పాటు వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకోనున్నాయని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలనిప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. భారత వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం జారీ చేసిన వాతావరణ నివేదిక ప్రకారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు (64.5 నుండి 115.5 మి.మీ) కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షంతో పాటు గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉంది. ఉరుములు, తీవ్రమైన మెరుపులతో కూడిన పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వాతావరణంలో తలెత్తే ఈ మార్పుల దృష్ట్యా ప్రజలు ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు:చెట్ల కింద ఆశ్రయం పొందవద్దు.వర్షం లేదా ఉరుములు వచ్చే సమయంలో ఏట్టి పరిస్థితుల్లోనూ పెద్ద చెట్ల కింద, ముఖ్యంగా ఒకే చెట్టు ఉన్న చెట్ల కింద నిలబడకూడదు. కాంక్రీట్ భవనాలు సురక్షితమైన ప్రాంతాల్లో రక్షణ పొందాలి. ఉరుములు వచ్చే సమయంలో రైతులు పొలాల్లో పనులు తాత్కాలికంగా నిలిపివేయాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను నిలిపివేయడం మంచిది. బలమైన గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉంది. దీనివల్ల విద్యుత్ మరియు నీటి సరఫరాకు అంతరాయం కలగవచ్చు. ప్రజలు అధికారులకు సహకరించాలి. ప్రజలు ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం ప్రభుత్వం సూచించిన 'దామిని' యాప్, 'మౌసమ్'యాప్ మరియు రైతులు 'మేఘదూత్' యాప్‌లను మొబైల్స్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వాతావరణ అప్‌డేట్స్ గమనిస్తూ ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య




**ముద్ర, కోరుట్ల:** కోరుట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్‌పి క్యాంప్, గడి కల్లూరు రోడ్‌లో బడి బాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, ఇంటింటికీ తిరుగుతూ నిర్వహించారు. బడి ఈడు వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రీ–ప్రైమరీ తరగతులను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే విధంగా విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.బడి బాట కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు గడి పాఠశాలలో 56 మంది నూతన విద్యార్థులు పాఠశాలలో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, యస్ పూర్ణచందర్, ధనలక్ష్మి , సుమలత, భవాని, అంగన్వాడీ టీచర్స్ హిమగిరి, ప్రసన్న లక్ష్మి , మాధవి, శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
బుధవారం 10.06.2026
www.mudranews.in | @mudranews



## ఫైబర్ కోసం..



పప్పుధాన్యాలు, గింజలు చేర్చండి:రోజూ తినే ఆహారంలో శనగలు, బఠానీలు, రాజ్మా మరియు వివిధ రకాల పప్పులను భాగం చేసుకోండి. ఇవి ఫైబర్‌తో పాటు శరీరానికి కావలసిన ప్రోటీన్లను కూడా పుష్కలంగా అందిస్తాయి.

# పాలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**చెరువుమాదారంలో డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ను**
**ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి**



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** గోదావరి జలాలను పూర్తిస్థాయిలో అందించి పాలేరు ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆర్థిక సేవలు అందించాలనే లక్ష్యంతో చెరువు మాదారంలో డీసీసీబీ శాఖను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో సాగునీటి వ్యవస్థ బలంగా ఉందని, పాలేరు రిజర్వాయర్, నాగార్జున సాగర్, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందడంతో ఈ ప్రాంతం మరింత సస్యశ్యామలంగా మారనుందని పేర్కొన్నారు.సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదనంగా రూ.4,800 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. గత రెండున్నరేళ్లలో రైతుల ఖాతాల్లో దాదాపు రూ.లక్ష కోట్లు జమ చేశామని, దేశంలోనే అతిపెద్ద స్థాయిలో రూ.20 వేల కోట్ల రుణమాఫీ తెలంగాణలో అమలు చేశామని అన్నారు.ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతు సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలని ప్రతిపక్షాలకు సూచించారు.ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకప్పుడు ఎకరం భూమి రూ.50 వేలకే లభించిన పాలేరు ప్రాంతంలో ప్రస్తుతం భూముల విలువ రూ.50 లక్షలకు చేరిందని, ఇది ప్రాంత అభివృద్ధికి నిదర్శనమని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకులు కేవలం రైతులకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రజలందరికీ ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయని చెప్పారు. ఖమ్మం డీసీసీబీ 54వ శాఖ ప్రారంభం గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడు తుందని పేర్కొన్నారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల భారాన్ని మోస్తూ.. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** గత ప్రభుత్వాల వల్ల రాష్ట్రంపై పడిన రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం భువనగిరిలో నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిం చారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని పేర్కొన్న భట్టి, గత ప్రభుత్వం ఉచిత విద్యుత్ పేరుతో డిస్కంలను అప్పుల పాలు చేసిందని విమర్శించారు. ప్రస్తుతం 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు అవసర మైన విద్యుత్ ఖర్చు రూ.14 వేల కోట్లను ప్రభుత్వం చెల్లిస్తూ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తోందన్నారు.2025–26లో 18,546 మెగావాట్ల రికార్డు స్థాయి పీక్ డిమాండ్ నమోదైనప్పటికీ విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలగకుండా నిర్వహిం చామని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు రెండున్నరేళ్లలో రూ.67 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిం చామని, ఐదేళ్లలో ఈ మొత్తాన్ని రూ.1.25 లక్షల కోట్లకు పెంచుతామని వెల్లడించారు. కోటి 6 లక్షల పేద కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.గతంలో నిర్వీర్యమైన టీఎస్‌పీఎస్సీని పునర్వ్యవస్థీకరించి 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లకు రూ.22,500 కోట్లు మంజూరు చేశామని, ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. అదనంగా ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇళ్లను కేటాయించనున్నట్లు వెల్లడిం చారు. త్వరలో రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు ప్రమాద బీమా కింద రూ.5 లక్షల రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ భీమా" పథకాన్ని ప్రారంభించనున్నట్లు భట్టి ప్రకటించారు. అనంతరం భువనగిరిలో రూ.5.83 కోట్లతో నిర్మించిన టీజీఎస్‌పీడీసీ ఎల్ సర్కిల్ కార్యాలయ భవనాన్ని ప్రారం భించారు. అలాగే రూ.2.67 కోట్లతో నిర్మించిన వంకమామిడి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను రిమోట్ ద్వారా ప్రారంభించి, రూ.5.55 కోట్ల విలువైన విద్యుత్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్ర మంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకానికి నిదర్శనం ప్రజా దర్బార్

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వ హించిన ప్రజా దర్బార్ విజయవంతం కావడమే నిదర్శనమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12తో ముగియనుందని తెలిపారు.పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా విభజించి గత నెల రోజులుగా 'ప్రజల వద్దకే ప్రభుత్వం' నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించామని, సుమారు 25 వేల మంది ప్రజలను వ్యక్తిగతంగా కలిసి వారి సమస్యలు తెలుసుకున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 11 వేల, ఆసరా పింఛన్ల కోసం 5,200 దరఖాస్తులు అందాయని వెల్లడించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సమస్యలపై కూడా పెద్ద సంఖ్యలో వినతులు వచ్చాయని తెలిపారు.సాదాబైనామా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిబంధనలు సవరించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టామని, ఇప్పటికే 5.5 లక్షల దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. మరో 15 రోజుల్లో మిగిలిన ప్రక్రియ పూర్తవుతుందని, చట్టబద్ధంగా అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నామని, పాలేరు పరిధిలోని కాకరవాయి గ్రామంలో సర్వే విజయవంతంగా పూర్తైందని తెలిపారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అర్హతల ఆధారంగా విడతల వారీగా మంజూరు చేస్తామని, ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసిన 1,500 మందికి కూడా త్వరలో పరిష్కారం చూపనున్నట్లు మంత్రి చెప్పారు. గతంలో సేకరించిన ప్రభుత్వ భూములను గుర్తించి గృహ స్థలాల పంపిణీకి వినియోగిస్తామని తెలిపారు.ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని, అయితే ప్రజలకు ఉపయోగపడే సూచనలు ఉంటే వాటిని స్వీకరించి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్‌కు అన్ని పార్టీలకు చెందిన ప్రజలు వచ్చారని, ప్రభుత్వంపై ప్రజల్లో బలమైన నమ్మకం కనిపించిందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా ఉన్నప్పటికీ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికల్లో ప్రజలు మరోసారి ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ దవాఖానా సరైన వైద్యం అందాలి



**ముద్ర, తుంగతుర్తి:** ప్రభుత్వ దవాఖానాల్లో ప్రజలకు సరైన సమయంలో వైద్యం అందించాలని ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా ఉండాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీపీఎం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి సరైన వైద్యం అందుతుందా లేదా సిబ్బంది ఉన్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, ఉప్పుల సోమయ్య, జాజుగాల్ల ముత్తయ్య, గడ్డం ఎల్లయ్య, మడిపెది యాదగిరి, కందుకూరి చంద్రయ్య పాల్గొన్నారు.

## మెదడులో అరుదైన శస్త్ర చికిత్స




**ముద్ర, తుంగతుర్తి:** మెదడులో అత్యంత అరుదుగా కనిపించే కొలాయిడ్ సిస్టు తో బాధపడుతున్న మద్దిరాల మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన అంకటి విజయ (46) కు మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక ఎండోస్కోపిక్ శస్త్రచికిత్స నిర్వహించి కొత్త జీవితం ప్రసాదించారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.

### బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన
# నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** నగరంలో 12 సంవత్సరాల బాలికపై జరిగిన అత్యంత అమానుషమైన లైంగిక దాడి ఘటనను సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఖండిచారు. బాధిత బాలికను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికపై లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, ఆధారాలు లేకుండా చేయాలనే దురుద్దేశంతో నాలుగు అంతస్తుల భవనం పైనుంచి కిందకు తోసి వేయడం సభ్యసమాజం తలదించుకునే అత్యంత ఘోరమైన నేరమని అన్నారు. ఈ ఘటనలో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత బాలికకు మెరుగైన వైద్య చికిత్సను ప్రభుత్వ ఖర్చులతో అందించడంతో పాటు, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థికసాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి సీపీఎం సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని, న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, నగర నాయకులు పత్తిపాక నాగ సులోచన, భాగం అజిత, కూచిపూడి నరేష్, బీబీ ,కుమారి, సుజిత, పావని, అమీనా పాల్గొన్నారు.

**సమగ్ర విచారణ జరపాలి**

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన సంఘటనపై సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం జిల్లా నాయకులు ఝాన్సీ, శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిందితులను అధికార పార్టీ చెందిన మాజీ కార్పొరేటర్లు కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు వార్తలొస్తున్న నేపథ్యంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగ కుండా పోలీస్ అధికారులు దీనిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఘటనను ఖండించిన మాజీ మంత్రి పువ్వాడ**

12ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి బిల్డింగ్ పైనుండి తోసేసిన ఘటన మాజీ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ ఖండించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఫోన్ చేసి బాధిత కుటుంబంతో మాట్లాడి వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆడపిల్లలను కళ్ళలో పెట్టి కాపాడుకున్నాం అన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపిల్లలు సామాన్యులు స్వేచ్ఛగా బతికే పరిస్థితి కన్పించడం లేదన్నారు వారికి న్యాయం జరిగే వరకు పార్టీ వారి తరపున కొట్లాడుతుందన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ఈ నెల 20, 21, 22 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మాజీ నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పిఎంసి జిల్లా కన్వీనర్ సురుపంగ శివలింగం లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు – పాలకుల వైఖరి " పై "చర్చా వేదిక " ను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఎల్ హెచ్ పిస్ జిల్లా కార్యదర్శి భాస్కర్ నాయక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి , గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి , గుంటోజి శ్రీనివాస్ చారి, సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కమిటీ సభ్యులు బొడ్డు కిషన్ , దొడ్డి బిక్షపతి , బోయ యాదయ్య, వల్లంబట్ల శ్రీనివాసరావు , కొండపురం యాదగిరి , మానే సాలయ్య , చింతకాయల నర్సింహ, అందెల జ్యోతి, చెక్కిళ్ల ఉపేంద్ర , గ్యార అండాలు , చింతల సుదర్శన్ , యాట బాలరాజు, కందుల హనుమంతు , మేడి ముకుందం, గాజుల అంజయ్య పాల్గొన్నారు.

## పెరిగిన మార్కెట్ విలువలతో భారంగా రిజిస్ట్రేషన్లు

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భూములు, స్థలాల మార్కెట్ విలువలను భారీగా పెంచడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు అన్నారు. పెరిగిన భూముల రేట్లు తగ్గించాలని కోరుతూ మంగళవారం భువనగిరి సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. డాక్యుమెంట్ రైటర్స్ శ్రీనివాస్, ఆబిద్ అలీ, ఎండి రఫియుద్దిన్, షాకీర్, భాస్కర్, మనోజ్, వసంత, ఆదిల్, హరీష్, కరీముద్దీన్, శ్రీకాంత్, మల్లేష్, సుదీర్, సాయి, యుగేందర్, నవీన్, మహేష్, అశోక్, దేవేందర్, వినయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేయాలి

**భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరేలా జిల్లా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి కట్టుగా కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీ కి వివిధ శాఖల అధికారులు నివేదికలు వారి పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలని, అధికారులు పారదర్శకంగా పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు పెద్ద ఎత్తున ప్రచారం చేసి అవగాహన కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆయా శాఖల్లో అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సద్వినియోగం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలనిఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్స్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు తీర్చేదెన్నడు?

**- జిపిఎఫ్ బకాయిలు రాని పెన్షనర్లు - ఉద్యోగ విరమణ బకాయిలు ఏవి?**




**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** సమస్యలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సతమతమవుతున్నారని, సమస్యలు సత్వరం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి) రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేసారు. మంగళవారం కృషిభవన్లో జరిగిన పెన్షనర్ల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం మాట్లాడారు. వైద్యశాలల ఎంపిక జరగ కుండా, ఈహెచ్ఎస్ విధివిధానాలు లేకుండా పెన్షనర్ల కు సమాచారం లేకుండా ప్రీమియం మిన హాయింపు చేయటం శోచనీయమని, రాష్ట్ర ప్రభుత్వం సత్వరం స్పందించి పెన్షనర్ల మానసిక ఆందోళనకు పరిష్కారం చూపా లని డిమాండ్ చేసారు. రెండు సంవత్సరాలుగా ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని, వందలాది మంది పెన్షనర్లకు జిపిఎఫ్ బకాయిలు ఇప్పటికి జమకాలేదని, సత్వరమే పెన్షనర్ల జిపిఎఫ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బకాయిపడ్డ ఐదు విడతల కరువుభత్యం మంజూరు చేయాలని, డిఏ బకాయిలు పెన్షనర్లకు ఏక మొత్తంగా చెల్లించాలని,పిఆర్సిని సత్వరం అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎ సమావేశంలో సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, చీదిరాల వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, గుర్రాల శ్రీనివాసరావు, కనపర్తి వెంకటేశ్వర్లు, పెదమళ్ళ సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బోజెడ్ల కృష్ణకుమారి, ప్రసాదరావు, నాగప్రసాద్, సుధాకర్, రామనాధం, హుస్సేన్, శివకుమార్,దేవప్రసాద్, ఆదినారాయణ , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిలదీస్తారనే భయంతో అరెస్ట్ లు



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** ఎన్నికల హామీలపై నిలదీస్తారనే భయంతో తమని అరెస్టు చేశారని బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. మంగళవారం పట్టణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ముందు ఇచ్చిన హామీల మంత్రి పర్యటనలు అడ్డుకుంటారని భయంతో అరెస్ట్ చేశారని ఆలోచించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ కౌన్సిలర్ ఖాజా అజీమోద్దిన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు కాజం, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు పెంట నితీష్, నాయకులు నిలుగొండ శివ, గుజ్జ పవన్, సైదులు ఉన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 10.06.2026
www.mudranews.in | @mudranews



### ఫైబర్ కోసం నట్స్, సీడ్స్ స్నాక్స్‌గా తీసుకోండి

చిరుతిళ్లకు బదులుగా బాదం, వాల్‌నట్స్, చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్ (అవిసె గింజలు) వంటివి స్నాక్స్‌గా తినండి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా పీచు పదార్థాన్ని సమృద్ధిగా అందిస్తాయి.



# రుణ లక్ష్యాల సాధన దిశగా బ్యాంకులు పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ హైమావతి**

**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :**

సిద్దిపేట జిల్లాలో ప్రాధాన్యతా మరియు ప్రాధాన్యేతర రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్‌ఆర్‌సీ) సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ రుణాలు, ప్రాధాన్యతా రంగ రుణాలు మరింత విస్తృతంగా అందించి లక్ష్యాలను చేరుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ఆధారిత పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని బ్యాంకులు మొత్తం రూ.9,450 కోట్ల రుణాలు పంపిణీ చేసి 87.60 శాతం లక్ష్య సాధన చేశాయని తెలిపారు. ఇందులో ప్రాధాన్యతా రంగానికి రూ.6,746.65 కోట్లు (76.26 శాతం), ప్రాధాన్యేతర రంగానికి రూ.2,658.86 కోట్లు (140.68 శాతం) రుణాలు అందించగా, స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీలు) రూ.851.86 కోట్లు (96.52 శాతం) రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

2025-26 సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు మరింత చురుకుగా వ్యవహరించాలని, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో కనీసం 90 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ముద్ర రుణాలు, విద్యా రుణాలు, వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈ రంగాల్లో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ప్రాధాన్యతా రంగాల రుణాల లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక రుణ మేళాలు నిర్వహించి రైతులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతు వేదికలు, గ్రామసభల్లో పాల్గొని రుణాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే రైతులకు సత్వర సేవలు అందించేందుకు ఐడీఓసీలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. త్రైమాసిక ప్రాతిపదికన లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి వాటి అమలుపై దృష్టి సారించాలని సూచించారు. పీఎంఎఫ్‌ఎంఈ, పీఎంఈజీపీ, ముద్ర యోజన, యూనియన్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్‌సెటీ) పథకాలలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువ ఆధారిత శిక్షణలు అందించాలని, అంతరించిపోతున్న గొల్లభామ చీరల నేసే కళను ప్రోత్సహించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం వినూత్న వ్యాపార ప్రణాళికలు రూపొందించడంతో పాటు టెక్స్‌టైల్స్ పార్క్, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.




ఫుడ్ సెక్యూరిటీ, ప్రాధా న్యతా రంగాల్లో కనీసం 97 శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో కరీంనగర్ జిల్లా కంటే అధిక పంట దిగుబడి నమోదైందని పేర్కొంటూ, ఇందు కు కృషి చేసిన రైతులు, అధికారులు, బ్యాంకర్లను అభినందించారు. రైతులు, స్వయం సహాయక సంఘాలకు అవసరమైన రుణాలు అందించడంతో పాటు గోదాముల నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరారు. ప్యాక్స్, ఐకేపీ సంస్థలు కూడా గోదాముల సదుపాయాలు కల్పించుకునేలా రుణ సహాయం అందించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులకు తగిన సలహాలు, ఆర్థిక సహకారం అందించి పంట దిగుబడులు తగ్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. సమావేశం అనంతరం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ కె. హైమావతి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎల్‌డీఎం హరిబాబు మాట్లాడుతూ, 2026-27 సంవత్సరానికి జిల్లాకు మొత్తం రూ.11,829 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు నిర్ణయించబడినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగానికి రూ.7,542 కోట్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈ) రూ.1,675 కోట్లు, మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.9,675 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,155 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హేమలత, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌ఎం మకరంద్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్‌ఎంలు ఈ. రాజయ్య, శ్రీనివాస్, డీసీసీబీ డీజీఎం విశ్వేశ్వర్, నాబార్డ్ డీడీఎం నిఖిల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, వ్యవసాయ, డీఆర్‌డీఏ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలి



**- కలెక్టర్ ప్రతిమా సింగ్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు కేవలం ఐఐఐటీ ప్రవేశాలకే పరిమితం కాకుండా దేశంలోని ప్రముఖ ఉన్నత విద్యా సంస్థలు, వైద్య కళాశాలల్లో ప్రవేశాలు సాధించే లక్ష్యంతో కృషి చేయాలని జిల్లా కలె క్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. విద్యా రంగంలో మెదక్ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, 560కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసా పత్రాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో వ్యక్తిని ఉన్నత స్థాయిలో నిలబెట్టేది విద్యేనని అన్నారు. విద్యార్థులు విద్యాభ్యాసంలో ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

### ఎఫ్‌ఎల్‌ఎన్ అమలు ద్వారా విద్యా ఫలితాల మెరుగుదల

అనంతరం జిల్లాలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్) ఫలితాల మెరుగుదలకు సంబంధించి 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లా వార్షిక ప్రణాళిక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న కలెక్టర్ ప్రతిమా సింగ్, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులకు నిర్వహించిన బేస్‌లైన్ అసెస్‌మెంట్ ఫలితాల ఆధారంగా వారి అభ్యసన స్థాయిని గుర్తించి, రాబోయే డిసెంబర్ నాటికి సామర్థ్యాలను గణనీయంగా పెంచేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. మండల స్థాయి సమీక్షా సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడంతో పాటు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత అభ్యసన విధానాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు) ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలను నిబంధనల మేరకు క్రమం తప్పకుండా తనిఖీ చేయడంతో పాటు, ఉపాధ్యాయుల పనితీరు, తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణపై పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఏసీజీఈ కరుణాకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు, సహాయ గణాంక అధికారి నవీన్, మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఉద్యమకారుల సమావేశం



**ముద్ర ప్రతినిధి, మెదక్:** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కే. కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని నియమించిన నేపథ్యంలో మెదక్ జిల్లాలో తెలంగాణ ఉద్యమకా రులను గుర్తించడం కోసం ఈనెల 10న సాయంత్రం టీఎన్జీవో భవన్ మెదక్ లో సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పో యిన వారు, శారీరక వికలాంగులైన వారిని, కేసులు నమోదైన వారిని, జైలు లో నిర్బంధించబడిన వారిని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడానికి ఏర్పాటు చేసుకున్న ప్రాతిపదికతో పాటు తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్మికులు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని తెలంగాణ సాధించుకున్నారు. మెదక్ జిల్లాలో జరిగిన అన్ని కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొన్న వారందరిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని జరిగే సమావేశంలో మెదక్ మండలం, పట్టణం, హవేలీ గణపురం, పాపన్నపేట, కొల్చా రం, వెల్దుర్తి మండలాలలో పనిచేసిన ఉద్యమకారులందరూ పాల్గొనాలని మెదక్ జిల్లా ఉద్యమ జేఏసీ సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది.

ఈ సమావేశంలో సడి మెల యాదగిరి, బి.కొండల్ రెడ్డి, శంకర్ దయాల్ చారి, బొందుగుల నాగరాజు, పీడీ ఆనందం, భూపాల్ రెడ్డి, కుమార్ మామిడి, బొమ్మల మైసయ్య, ఆకుల పెంటయ్య, కంది శ్రీనివాస్ రెడ్డి, సత్యం మనోహర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ





**ముద్ర ప్రతినిధి, మెదక్:**

మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పరిపాలన, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పని తీరును సమగ్రంగా పరిశీలించారు. ఎఫ్ఐఆర్‌ల నమోదు విధానం, స్టేషన్ డైరీలు, పెండింగ్ కేసుల పురోగతి, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్ నమోదు విధానం తదితర అంశా లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ సిబ్బందికి కేటాయించిన సామగ్రి, సర్వీస్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ... పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్య మైన దర్యాప్తు చేపట్టాలని, ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని ఆదేశించారు. డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐ లింగం తదితరులున్నారు.

### పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అదనపు ఎస్పీ వీకే సింగ్ తనిఖీ

జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని వివిధ విభాగాలను అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బెల్ ఆఫ్ ఆర్మ్స్, ఆర్ఐ స్టోర్స్, డ్యూటీ ఆఫీసర్ విభాగాలను సందర్శించి అక్కడి పనితీరు, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. ఆయుధాల భద్రత, నిర్వహణ విధానాలు, ఆయుధాల జారీ మరియు స్వీకరణకు సం బంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయుధాల నిర్వహణలో నిర్దేశిత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆర్ఐ స్టోర్స్‌ను తనిఖీ చేసి పోలీసు శాఖకు సంబంధించిన సామగ్రి నిల్వలు, వాటి సంరక్షణ, పంపిణీ విధానాలను పరిశీలించారు. స్టోర్స్‌లోని వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్యూటీ ఆఫీసర్ విభాగాన్ని తనిఖీ చేసిన ఆయన, విధుల నిర్వహణ, రిజిస్టర్ల నిర్వహణ, సమాచార నమోదు విధానాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అప్రమత్తం గా విధులు నిర్వహించాలని, అధికారిక రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. తనిఖీలలో ఆర్ఐ శైలందర్, ఆర్ఎస్సై నరేష్, హరీష్ రెడ్డి, మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

### సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ఎదుట

## కార్మికుల ధర్నా

**ముద్ర, శేరిలింగంపల్లి:**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కూకట్పల్లి జోన్, కుత్బుల్లాపూర్ జోన్, దుండిగల్, గండి మైసమ్మ, బాచుపల్లి, నిజాంపేట్, అమీన్పూర్, శేర్లింగంపల్లి మున్సిపల్ కార్మికులు కమిషన్ ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ అశోక్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మి నెంట్ చెయ్యాలని, కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయా లని, మూడు కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులందరికీ జిహెచ్ఎంసీలో చెల్లిస్తున్నట్లుగా అందరికీ సమాన పని సమాన వేతనాలను తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికులు ప్రమాదాల్లో మరణించిన వారికి రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, 60 సంవత్సరాల వయసు పైబడిన కార్మికులను తొల గిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు, వారసులకు రూ.15 లక్షల ఇవ్వాలని, మరణించిన కార్మికులకు దహన సంస్కరణకు రూ.30,000లు ఇవ్వాలని అన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు, వారాంతపు సెలవులు అమలు చేయాలని మరియు మూడు కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎస్ ఎఫ్ ఏ, జవాన్లకు మరియు వర్క్ ఇన్స్పెక్టర్లకు ప్రమోషన్లు కల్పించాలని, మున్సిపల్ కార్మికులందరికీ మొ దటి ప్రాధాన్యతగా గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇంది రమ్మ ఇల్లును కేటాయించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంలో టెక్నికల్ ప్రాబ్లం వల్ల అటెండెన్స్ కోల్పోతున్నారని వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి బి. లింగ స్వామి, ఐలాపురం రాజశేఖర్, శేరిలింగంపల్లి కార్యదర్శి కృష్ణ, బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్, అమిన్ పూర్ నాయకులు నాగేశ్వర్, మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్, కార్మికులు ఎల్లయ్య, పెంటయ్య, స్వామి, బిక్షపతి, సత్యం, రేణుక, పద్మ తదితరులు పాల్గొన్నారు

## చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:**

నాగర్‌కర్నూల్ జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామపంచాయతీలో లోక కళ్యాణం కోసం నిర్వహించిన చండీయాగంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన హరి మోహన్ రెడ్డి మనవరాలి జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

తదుపరి ఫ్యూచర్ సిటీలో రేపు నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

### ఉపసర్పంచ్ చెక్ పవర్ రద్దుపై

# మంత్రి సీతక్క ప్రకటన చేయాలి

**- రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బోట్ల కార్తీక్**

**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :**

గత కొన్ని రోజుల నుండి ఉప సర్పంచ్ ల చెక్కు పవర్ రద్దుపై వస్తున్నా ఊహ గానలపై మంత్రి సీతక్క ప్రకటన చేయాలని రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు బోట్ల కార్తీక్ డిమాండ్ చేశారు. సిద్దిపేట బీజేఆర్ ఫంక్షన్ హాల్లో ఉపసర్పంచ్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ ఉప సర్పంచుల అభివృద్ధిని అడ్డుకోవడం లేదు, గ్రామ పంచాయితీ పాలనలో ఎలాంటి ఇంట్రప్ట్ చేయడం లేదు కాని చెక్ పవర్ రద్దు చేస్తార ని వస్తున్న ఊహ గానాలను మంత్రి సీతక్క ఖండించాలన్నారు. ఇలాంటి వార్తల వల్ల పాలన పరంగా



చిక్కులు ఎదురవుతాయన్నారు. ఒకవేళ నిజంగానే చెక్ పవర్ రద్దు విషయంపై క్లారిటీ ఇవ్వకపోతే మరో ఉద్య మం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న 10 వేలకు పైగా ఉప సర్పంచ్ లతో కలసి హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నెల 25న పెద్ద ఎత్తున ధర్నా కార్య క్రమం చేపడుతున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల సంఘం నాయకులు కటకం స్వప్న, కమలాకర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013.
Published at H. No. 6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad-500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413 . email: mudradaily@gmail.com